***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : డిసెంబర్ 29, 2016.

## కాకినాడలో పోలీసుల నిర్భందానికి వామపక్షాల ఖండన

తూర్పుగోదావరి జిల్లా, కాకినాడలో జిఎంఆర్ పోర్టు నిర్మాణ భూసేకరణకోసం పబ్లిక్ హియరింగ్‌కు వెళ్ళకుండా అడ్డుకోవడానికి పోలీసులు ముందుస్తుగా ప్రజలను, సిపియం కార్యకర్తలను నిర్భందించడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి.

కాకినాడ జిఎంఆర్ పోర్టు నిర్మాణానికై తేది. 30.12.2016న పబ్లిక్ హియరింగ్ జరగనుంది. పోర్టు అవసరాలకోసమంటూ 6 గ్రామాల్లో బలవంతంగా భూసేకరణకు పూనుకుంటున్నది. ఇప్పటికే కాకినాడలో ఒక పోర్టు వుంది. మరో పోర్టు కోసం పెద్దఎత్తున రైతులనుండి బలవంతంగా భూములు లాక్కోవడాన్ని స్థానిక రైతులు వ్యతిరేకిస్తున్నారు. అందువల్ల బలవంతపు భూసేకరణను వ్యతిరేకించే వారిని డిసెంబర్ 30న జరగబోయే పబ్లిక్ హియరింగ్‌కు హాజరుకాకుండా అడ్డుకోవడానికి ఆఫీసులు, ఇళ్ళవద్ద పెద్దఎత్తున్న పోలీసులను మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇప్పటికే కాకినాడలోని సిపియం పార్టీ జిల్లా కార్యాలయాన్ని పోలీసులు దిగ్భందించారు. ఇది ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించడమే. బలవంతంగా ప్రజల అభిప్రాయాలను పోలీసుల అండతో అణచివేయాలని చూడడం దుర్మార్గం. వెంటనే సిపియం ఆఫీసును దిగ్భందించిన పోలీసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ ఈ నిర్భందం చర్యలను ప్రజాతంత్రవాదులు, అభ్యుదయ శక్తులు ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

(పెనుమల్లి మధు)
సిపిఐ(యం)

(కె.రామకృష్ణ)
సిపిఐ

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(గుర్రం విజయకుమార్)
సిపిఐ(యంఎల్)

(యం.వెంకటరెడ్డి)
యంసిపిఐ(యు)

(బి.బంగార్‌రావ్)
సిపిఐ(యంఎల్)లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ